

## నీట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 20.

జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్-2026) నిర్వహణ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, కూర్చునే ఏర్పాట్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే పరీక్షా కేంద్రంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఇన్విజిలేటర్ల విధులు, పరీక్షా సామగ్రి భద్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.నీట్ పరీక్షను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డా. సత్య శారద ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు పరీక్ష సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాసేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సూర్య తండా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠన బొడ్రాయి పండుగలు సందడి చేసిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, జూన్ 20 (వుదయం ప్రతినిధి): మండలం సూర్య తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, బొడ్రాయి పండుగ, ఉత్సవాల్లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని ఉత్సవాలను దర్శించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనుల కోసం రూ.51,000 విరాళాన్ని అందజేశారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక, సాంప్రదాయ ఉత్సవాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గుగులోత్ జాజు నాయక్, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, మునవత్ నారాయణ, చందు లక్ష్మన్, విజయ్, మునవత్ శంకర్, మునవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ లేదు కొనుగోళ్లు లేవు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 20.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలను బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బోనస్, కొనుగోళ్ల విషయంలో వెనక్కి తగ్గిందని ఆరోపించారు. 33 రకాల సన్నాల నుంచి కేవలం 7 రకాలకే బోనస్ పరిమితం చేయడం ద్వారా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రైతు బంధు, రైతు బీమా అమలులోనూ ప్రభుత్వం విఫలమైందని, యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకుని, అన్ని పంటలను యథావిధిగా కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ఖనిజాభివృద్ధి డైరెక్టర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తున్న వార్డు సభ్యుడు గ్రామస్తులు

**బడిబాట కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలకు పెరుగుతున్న విద్యార్థుల ఆదరణ. ప్రధానోపాధ్యాయుడు కాకాని అశోక్.**



ఖానాపురం జూన్ 20 (వుదయం ప్రతినిధి):ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఉపాధ్యాయ బృందం నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి మెల్లమెల్లగా ఆదరణ లభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకాని అశోక్ తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు ఆబోతు రవికుమార్ తన ఇద్దరు పిల్లలతోపాటు రాజబోయిన వెంకటేష్ ఎద్దు మహేందర్, ఎస్.కె రజాక్, ఎస్.కె. యాకూబ్ పాషా, సాదం రాజశేఖర్ ల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు హెచ్ఎం తెలుపుతూ, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు హెచ్ఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు హెచ్ఎం తెలుపుతూ ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మెరుగైన విద్యాబోధన చేస్తున్నట్లు హెచ్ఎం విద్యార్థులు తల్లిదండ్రులకు తెలుపుతూ, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ బట్టలు రుచికరమైన అల్పాహారం మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వాంకుడోత్ వాగ్య,భూక్య వీరన్న, వల్లాల అశోక్, బిల్లా వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్, మాజీ సర్పంచ్ భూక్య నరసింహ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల యాకన్న, వార్డు సభ్యుడు మీరా సాహెబ్, నాయకుడు మారబోయిన కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించే అన్ని రకాల సన్నధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించాలి

***బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో 33 రకాల వరి ధాన్యాలకు బోనస్. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 7 రకాల వరి ధాన్యానికె బోనస్ అట. సర్పంచ్ ఆబోతు శ్రీలతఅశోక్ యాదవ్.***



ఖానాపురం, జూన్ 20 (వుదయం ప్రతినిధి):ఎండనకా వాననక రాత్రి అనక పగలనకా ఆరుగాలం కష్టపడి రైతులు పండించే అన్ని రకాల సన్నధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించాలని మనుబోతులగడ్డ సర్పంచ్ ఆబోతు శ్రీలతఅశోక్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 33 రకాల సన్నధాన్యానికి కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు బోనస్ చెల్లిస్తే, ప్రజలకు రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు రకాల వరి ధాన్యానికే బోనస్ చెల్లిస్తామనడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాలు బీపీటీ-5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా. జై శ్రీరామ్, కేఎ న్ఎం-1638 (కూనారం సన్నలు), డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), కేఎన్ఎం-7715 ఈ రకాల వరి సన్న ధాన్యానికే కాకుండా మిగిలిన అన్ని రకాల వరి సన్నధాన్యానికీ బోనస్ చెల్లించే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ప్రజల పక్షాన రైతుల పక్షాన సర్పంచ్ డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని రకాల వరి సన్నధాన్యానికి బోనసిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రజల పక్షాన రైతుల పక్షాన ప్రభుత్వాన్ని పత్రికాముఖంగా ప్రశ్నిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



హనుమకొండ, జూన్ 20 (వుదయం ప్రతినిధి) : స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల (అటానమస్)లో ఎన్ఎస్ఎస్ (యూనిట్ 1,2,3), ఫిజికల్ ఎడ్యుకేషన్, హెల్త్ క్లబ్, మరియు జంతుశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.?కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుండి యోగా భారతీయుల జీవన విధానంలో భాగమని, నిత్యం యోగా సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ (వరంగల్) డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, యోగా శిక్షకులు ఎం. శోభ మాట్లాడుతూ.. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసం సిద్ధిస్తాయని తెలిపారు. ప్రాణాయామం శ్వాసను క్రమబద్ధీకరించి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వివరిస్తూ.. విద్యార్థినులతో ఆసనాలు, ప్రాణాయామం చేయించారు.?ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, డా. రామా రత్నమాల, డా. వి. మమత, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు వార్డు సభ్యులు ఆదర్శం

**ఇంటి నుంచి స్టీల్ ప్లేట్లు తెచ్చుకుని భోజనం చేసిన మహిళా ప్రతినిధులకు సత్కారం**



రాయపర్తి, జూన్ 20 (వుదయం ప్రతినిధి): ప్రజల అలవాట్లలో మార్పు తీసుకువచ్చి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూచన ప్రకాశ్ పిలుపునిచ్చారు. రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన 2వ, 3వ బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమంలో వినూత్న సంఘటన చోటుచేసుకుంది. ప్లాస్టిక్ రహిత సమాజం లక్ష్యంగా శిక్షణకు హాజరైన పలువురు మహిళా వార్డు సభ్యులు తమ ఇళ్ల నుంచి స్టీల్ ప్లేట్లు తెచ్చుకుని మధ్యాహ్న భోజనం చేశారు. పర్యావరణ పరిరక్షణపై వారు చూపిన ఈ చొరవను ఎంపీడీవో కూచన ప్రకాశ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి, చిరు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ, "సమాజంలో మార్పు మన నుంచే ప్రారంభం కావాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మహిళా వార్డు సభ్యులు ఇంటి నుంచి ప్లేట్లు తెచ్చుకోవడం అభినందనీయం. గ్రామాల అభివృద్ధిలో, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకురావడంలో వార్డు సభ్యులు, ఉప సర్పంచులు కీలక పాత్ర పోషించాలి. వీరిని చూసి గ్రామ ప్రజలు స్ఫూర్తి పొందాలి" అని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఉప సర్పంచులతో పాటు శిక్షకులు విజేందర్, నర్సయ్య, పద్మనాభ స్వామి, మండల పరిషత్ సిబ్బంది వరుణ్, పాషా, ఈ-పంచాయతీ ఆపరేటర్లు సంతోష్, సతీష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి

**- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



హనుమకొండ, జూన్ 20 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారంలో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించి, ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవితలతో కలిసి భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పురోగతి, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, సంక్షేమ పథకాల అమలుపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

?కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల నమోదు నుంచి ఛార్జిషీట్ దాఖలు వరకు వేగంగా చర్యలు తీసుకోవాలి. బాధితులకు ఆర్థిక సాయం, పునరావాసం సకాలంలో అందేలా చూడాలి.

?నిధుల సద్వినియోగంపై ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిర్దేశిత లక్ష్యాలకే వినియోగించాలి.

?క్షేత్రస్థాయి పరిష్కారాలు, ప్రతి నెల చివరి శనివారం జరిగే పౌర హక్కుల దినోత్సవంలో తహసీల్దార్లు, పోలీసులు పాల్గొని భూ సమస్యలను పరిష్కరించాలి.

?రిజర్వేషన్లు, ఉపాధి, ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయాలి. ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాధాన్యం ఇవ్వాలి. ఉపాధి హామీ పనుల వద్ద నీడ, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలి.

?నిరంతర పర్యవేక్షణ, ప్రతి మూడు నెలలకొకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలి.

?కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భద్రకాళి ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబాలకు న్యూ శాయంపేటలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తున్నామని, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అలాగే మొంథా తుఫాను వల్ల ముంపునకు గురైన గోపాలపూర్ ఊర చెరువు పరివాహక ప్రాంతాల్లోని సమాధుల కోసం ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు.

?అనంతరం చెరబండ రాజు కాలనీకి చెందిన అర్హులైన లబ్ధిదారులకు న్యూ శాయంపేటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను కమిషన్ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవోలు, ఏసీపీలు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**: ప్రిన్సిపాల్ డాక్టర్ గోవు మాథ్యాస్ రెడ్డి**



హనుమకొండ, జూన్ 20 (వుదయం ప్రతినిధి) : పట్టణంలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ ప్లస్ టు పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవు మాథ్యాస్ రెడ్డి, డైరెక్టర్ సునీత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి యోగా వేడుకలను ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ గోవు మాథ్యాస్ రెడ్డి, డైరెక్టర్ సునీత రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని, ఒత్తిడి లేని ఉత్సాహవంతమైన వాతావరణం సిద్ధిస్తుందని తెలిపారు.

?అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం చేశారు. వివిధ యోగాసనాల ప్రాధాన్యతను, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యోగా చేయడంతో మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుంది.

**మోడల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం. మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ పెరక సునీత.**



ఖానాపురం, జూన్ 20 (వుదయం ప్రతినిధి):ప్రతిరోజు యోగా చేయడంతో మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుందని మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ పెరక సునీత తెలిపారు.? మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని మోడల్ స్కూల్ కళాశాలలోని ఉపాధ్యాయ బృందము విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పలు రకాల యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ

ప్రతిరోజు పిల్లలు పెద్దలు యోగా సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి ఆందోళనలు తగ్గి ఏకాగ్రత పెరిగి విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని తెలుపుతూ, పెద్దలలో ఏకాగ్రత పెరిగి చేసే పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పర్వతగిరి పిఏసీఎస్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్



పర్వతగిరి, జూన్ 20 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన ముంజంపెల్లి రాములు గత రోజులనుండి అనారోగ్యం తో గురై శనివారం రోజు ఉదయం 8 గంటలకు తుది శ్వాస వీడిచారు వారి పార్థివ దేహానికి పూల మాలల తో సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పర్వతగిరి పిఏసీఎస్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ , పరామర్శించినారు.మాజీ ఎంపీటీసీ కో -ఆప్షన్ సభ్యులు షబ్బీర్ ఆలీ, మాజీ సర్పంచ్ బాబు, మాజీ ఉప సర్పంచ్ రాపోలు యాకయ్య, కుల పెద్దలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లుగా నరకప్రాయం.. చండూరు రోడ్డు పనుల్లో తీవ్ర ఆలస్యం!

- అసంపూర్తిగా డ్రైనేజీలు.. అడుగడుగునా గుంతలు
- నాణ్యత లోపించిన డివైడర్లు.. మూడు నెలలైనా పట్టించుకోని అధికారులు
- పట్టణ ప్రజలు, వాహనదారుల తీవ్ర అవస్థలు




చండూరు, జూన్ 20 (వుదయం):చండూరు పట్టణ ప్రజల రోడ్డు కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన రెండు వరుసల (డబుల్ రోడ్) పనులు.. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తికాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల నత్తనడక తీరు వెరసి చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రయాణం నరకప్రాయంగా మారింది.

అసంపూర్తిగా డ్రైనేజీలు.. నిలిచిన మురుగునీరు

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ అక్కడక్కడే నిలిచిపోయింది. పలుచోట్ల డ్రైనేజీ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. దీంతో తీవ్ర దుర్వాసన రావడమే కాకుండా, దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. స్థానిక కాలనీవాసులు, వ్యాపారస్తులు ఈ నరకప్రాయమైన వాతావరణంలో బతకలేకపోతున్నామని "వుదయం విలేఖరి" వద్ద తమ ఆవేదనను వెళ్లగక్కారు. నాణ్యత లోపించిన నిర్మాణాలు: బైక్ ఢీకొడితే కూలిన డివైడర్! రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఎంతటి నాణ్యతా లోపాలకు పాల్పడ్డారో చెప్పడానికి చండూరులోని మునుగోడు రోడ్డే నిదర్శనం. గత మూడు నెలల క్రితం ఈ రోడ్డులో ఓ బైక్ నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొట్టింది. సాధారణంగా బైక్ ఢీకొడితే డివైడర్ గీరుకుపోవాలి లేదా చిన్నగా దెబ్బతినాలి. కానీ, ఇక్కడ ఏకంగా డివైడర్ మొత్తం ధ్వంసమై ముక్కలైంది.

పట్టణ ప్రజల అనుమానాలు

సిమెంట్, ఇసుక మిశ్రమంలో తీవ్రంగా నాణ్యత లోపించడం వల్లే స్వల్ప ప్రమాదానికే డివైడర్ కుప్పకూలిందని పట్టణ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగి మూడు నెలలు గడుస్తున్నా, ధ్వంసమైన డివైడర్‌ను పునరుద్ధరించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. పర్యవేక్షణ కరువైంది.. ఇప్పటికైనా స్పందించండి! లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి చేపడుతున్న ఈ పనులపై మున్సిపల్ అధికారులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, చండూరు మున్సిపాలిటీలో నిలిచిపోయిన రోడ్డు, డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయించాలని, నాణ్యత లోపించిన డివైడర్లపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పేకాట స్థావరం పై దాడి...

### ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు...
### 20,500 నగదు ఏడు సెల్ ఫోన్లు ఏడు బైకుల స్వాధీనం



కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అల్లమీయగుట్ట సమీపంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు శుక్రవారం రాత్రి కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి సిబ్బందితో అట్టిస్తావరం పై దాడి చేసి అక్కడ పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20,500 రూపాయల నగదు ఏడు సెల్ ఫోన్లు ఏడు బైక్ లను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తో పాటు ఎస్బి కానిస్టేబుల్ శంకర్ సిబ్బంది పాల్గొన్నారు

# కోరుట్ల డిపో నుండి పుణ్యక్షేత్రాల సందర్శన విహారయాత్రలు పెళ్లిలకు అద్దెకు బస్సులు...




కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల డిపో నుండి పెళ్లిళ్లకు విహారయాత్రలకు సరసమైన ధరలకే అద్దెకు బస్సులు ఇవ్వబడును ప్రయాణికుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాల సందర్శనకు కూడా బస్సులు ఇవ్వబడును ఇందులో భాగంగా తేదీ 19 6 26 (శుక్రవారం) రోజున కోరుట్ల డిపో నుండి రాజధాని ఏసీ బస్సుశక్తిపీఠాలైన కొల్లాపూర్ తుల్జాపూర్ పండరీపూర్ ల పుణ్యక్షేత్రాలు సందర్శనకు బయలుదేరి తిరిగి ఆదివారం వచ్చును మరిన్ని వివరాల కొరకు 9963961503,9440485576 నెంబర్లను సంప్రదించగలరని అలాగే ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం అని డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు

# మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేసే వరకు విశ్రమించొద్దు - జగదీష్ రెడ్డి పిలుపు

### కాంగ్రెస్ దుర్మార్గపు ప్రభుత్వం
### - వడ్లు కొనమని క్యాబినెట్‌లోనే తీర్మానం



సూర్యాపేట జూన్ 20 వుదయం ప్రతినిధి

ఈ రాష్ట్రంలో అత్యంత దుర్మార్గమైన ప్రభుత్వం ఉందని, క్యాబినెట్ మీటింగ్ పెట్టి మరీ వడ్లు కొనమని చెప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ అని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. సూర్యాపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సర్' ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, చాలా ఓట్లు గల్లంతు అయ్యే ప్రమాదం పొంచి ఉందని, అందుకే కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని జగదీష్ రెడ్డి సూచించారు. మళ్లీ కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిని చేసే వరకు కార్యకర్తలు విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

సూర్యాపేటకు కాంగ్రెస్ నాయకులు మూసి మురికి నీరు అందించారని, మిషన్ భగీరథ పథకంతో తాము స్వచ్ఛమైన నీళ్లు అందించామని గుర్తుచేశారు. రైతును రాజును చేసింది కేసీఆర్ గారేనని, చినుకు పడగానే నాగలి భుజాన వేసుకొని ధీమాగా ఎవుసం చేసేలా చేశారని కొనియాడారు. ఆనాడు వడ్లు కొనమని కేంద్రం చెప్తే ఢిల్లీకి పోయి ధర్నా చేసిన నాయకుడు కేసీఆర్ అని, కేంద్రం కొనకపోతే తామే ధాన్యం మొత్తాన్ని కొన్నామని తెలిపారు. సన్నాలకు బోనస్ అని చెప్పి మోసం చేశారని, కేంద్రాన్ని సాకుగా చూపి ఇక్కడ ధాన్యం కొనమని రేవంత్ రెడ్డి చెబుతున్నారని మండిపడ్డారు.

నిలువెల్లా విషం నింపుకున్న చంద్రబాబు నాయుడు, మోడీల కలయికలో వచ్చిన హైబ్రిడ్ ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. వీళ్ల పీచం అణిచి, ఆట కట్టించే ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వచ్చాక గ్రామాల్లో అలజడులు, కొట్లాటలు, గొడవలు మొదలయ్యాయని ఆరోపించారు. యూరియా ఇవ్వలేని చేతకాని సన్నాసి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. మోసపోయామని రాష్ట్రంలో ప్రతి ఒక్క వర్గం బాధపడుతోందని, అందరినీ ఏమార్చి మోసం చేసి మాయ చేశాడు ఈ రేవంత్ రెడ్డి అని విమర్శించారు.

ఆనాడు కడుపు కట్టుకొని అభివృద్ధి చేసి చూపామని, పారదర్శకంగా పాలన చేశామని జగదీష్ రెడ్డి అన్నారు. పాలన అంటే ఇలా ఉండాలని చేసి శభాష్ అనిపించారు కేసీఆర్ గారని, ప్రభుత్వ ఆస్తులు పెంచామని తెలిపారు. ఇవాళ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి దోచుకొని దాచుకుంటున్నారని, రాష్ట్ర సంపద అంతా దోచుకుంటున్నారని ఆరోపించారు.

# ఉద్యోగుల ఆరోగ్య భద్రత ఈ హెచ్ఎస్ ట్రస్ట్ భాధ్యత...

### టీపిసిఏ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య...



జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) ఉద్యోగుల పెన్షనర్ల ఆరోగ్య భద్రత ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ భాధ్యత అని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య అన్నారు టిపిసిఏ అసోసియేషన్ జగిత్యాల జిల్లా స్థాయి సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది ఈసమావేశానికి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య హాజరయ్యారు ఈసందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఈహెచ్ఎస్ కు సంబంధించి ఉద్యోగులకు పెన్షనర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆర్థిక శాఖ మే నెల వేతనాల్లో 1.5 శాతం కోత విధించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు భార్యా భర్తలు ఉద్యోగులయినా పెన్షనర్లు అయినా ఇద్దరి నుంచి ప్రీమియం కట్ చేయవద్దని ఉద్యోగులు పెన్షనర్ల భాగ స్వామ్యంతో కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటు అవుతున్న ట్రస్ట్ లో లాభపేక్ష లేకుండా నిధులు దుర్వినియోగం కాకుండా అవసరం ఉన్న ఉద్యోగులకు పెన్షనర్లకు రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు అందించడం ట్రస్ట్ ప్రాథమిక భాద్యత అని పేర్కొన్నారు అనంతరం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అయినందున ఇంకా జాప్యం చేయక కమిషన్ రిపోర్ట్ అందుకొని పీ ఆర్ సీ అమలు చేయాలని పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్ కార్యదర్శి దుబ్బేశం రాయికల్ అధ్యక్షులు రాములు మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ కార్యదర్శి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి బిల్డింగ్ కొరకు 12 లక్షల రూపాయల నిధులు మంజూరు...

### తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్ జూన్ 20 (వుదయం విలేకరి) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 1 బిల్డింగ్ నిర్మాణం కొరకు 12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేపించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్బంగా గుండంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, JAGTIAL

# రాజీ మార్గమే రాజమార్గం...

### తండ్రి కొడుకు మధ్య కుదిరిన సయోధ్య...
### ఆరేళ్లుగా సాగుతున్న భూమి వివాదం...
### న్యాయవాదుల చొరవతో లోక్ ఆదాలత్ తో పరిష్కారం...



కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) ఆరేళ్లుగా తండ్రి కొడుకుల మధ్య న్యాయస్థానంలో కొనసాగుతున్న భూ వివాదం ఎట్టకేలకు లోక్ అదాలత్ వేదికగా సమసిపోయింది తల్లిదండ్రుల పోషణ భారం వైద్యఖర్చులు బాగోగులకు చూసుకోవడమే కాకుండా తోడ బుట్టిన సోదరికి తండ్రి నుంచి పొందిన స్థిరాస్తి నుంచి 4 గుంటల స్థలం రిజిస్ట్రేషన్ చేసుటకు 6.50 లక్షల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించడంతో తండ్రి కొడుకుల నడుమ నెలకొన్న ఆరేళ్ల పంచాయతీకి తెరపడింది రాజీ మార్గంలో తండ్రి కొడుకుల నడుమ సయోధ్య కుదర్చడంలో న్యాయవాదులు తీసుకున్న చొరవ పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి పూర్వపరాలిలా ఉన్నాయి మన్నేగూడం గ్రామానికి చెందిన ఆర్మూర్ మానాల భీమయ్యకు కొడుకు ఆర్మూర్ భీమయ్య కూతురు లత ఉన్నారు తండ్రి మానాల భీమయ్య తన పేరిట ఉన్న 3 ఎకరాల 30 గుంటల భూమిని గత కొన్ని సంవత్సరాల క్రితం కొడుకు భీమయ్యకు సేల్డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు కాగా ఆ సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తల్లిదండ్రుల పోషణలో భాగంగా నెలవారీ పోషణ భత్యం వైద్యఖర్చులు కొడుకు పెట్టుకోవాలి కానీ కొంత కాలం తర్వాత ఆ ఒప్పందం ఉల్లంఘించడటంతో తండ్రి మానాల భీమయ్య ఆ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తన పేరిట మార్పిడి కోసం కోర్టును ఆశ్రయించాడు దాదాపు ఆరు సంవత్సరాలుగా (ఓఎస్ నెం 112/2020) కేసు కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నడుస్తున్నది ఈ నెల 20న లోక్ అదాలత్ ఉన్న నేపథ్యంలో ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి కే పావని బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రాజీమార్గంలో కేసుల పరిష్కారంలో న్యాయవాదులు తమవంతు కృషి చేయాలని సూచించారు ఈ క్రమంలో మానాల భీమయ్య తరపున న్యాయవాది భీమనాతి రఘు ప్రతివాది అయిన ఆర్మూర్ భీమయ్య తరపున న్యాయవాది బోయిని సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని తండ్రి కొడుకుల మధ్య చర్చలు జరిపి వివాదాన్ని కొలిక్కి తెచ్చారు తల్లిదండ్రుల పోషణ కోసం నెలకు 8 వేలు భత్యం ఇవ్వడంతో పాటు ఆలనా పాలన చూసుకోవాలి వైద్యానికి సంబంధించి ఖర్చులు చెల్లించాలి అదే విధంగా తోడబుట్టిన సోదరి లతకు 6.50 లక్ష రూపాయలు తండ్రి నుంచి పొందిన భూమి నుంచి 4 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలి ఈ నిబంధనలకు వాది ప్రతివాదులు అంగీకరించి రాజీపడ్డారు ఈ మేరకు శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా న్యాయమూర్తి సమక్షంలో ప్రతివాది భీమయ్య తన సోదరికి 5.50 లక్షల రూపాయల చెక్కు రూపంలో లక్ష రూపాయలు నగదు రూపంలో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా న్యాయమూర్తి కే పావని మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని సమస్యను శాంతి యుతంగా శాశ్వత పరిష్కారం చేసుకోవాలని సూచించారు తండ్రి కొడుకుల నడమ నెలకొన్ని వివాదాన్ని రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేసిన న్యాయవాదులను పలువురు అభినందించారు లోక్ అదాలత్కు వచ్చిన కక్షిదారులకు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ తాగునీటి వసతిని కల్పించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు ఏజీపీ రాజేశ్ ఖన్నా ఉమా రమేష్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది...

### బీఆర్ఎస్ నాయకులు...



మెట్ పల్లి జూన్ 20 (వుదయం విలేకరి ) మెట్‌పల్లి పట్టణంలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు మెట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికే వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణలో అన్నదాతలను అనాథలుగా మార్చే పరిస్థితులు తీసుకొచ్చారన్నారు కేంద్రం నిర్దేశించిన కోటా వరకు మాత్రమే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్క గింజ కూడా కొనదని చెప్పడం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు గతంలో రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును కేంద్రంగా చేసుకుని రైతుబంధు రైతుబీమా సాగునీటి ప్రాజెక్టులు మిషన్ కాకతీయ వంటి పథకాలను అమలు చేసిందని తెలిపారు మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువుల పునరుద్ధరణ చేసి భూగర్భ జలాలను పెంచామని కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేశామన్నారు రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందించి రైతు కుటుంబాలకు భరోసాగా రైతుబీమా పథకాన్ని అమలు చేశామని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని వెంటనే ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన విధానం ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మండలం కల్లెడ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మీ ఎల్లయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి చీర ను కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ సందీప్ రావు మాజీ సర్పంచులు మహేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ రాజన్న ఎంపీఓ రవి బాబు నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొల్లపల్లి రాజన్న రమేష్ అంజి మంచాల శ్రీనివాస్ సర్పంచులు నాయకులు గ్రామ ప్రజలు యువత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ భవనాలకు నిధుల మంజూరు

కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం కల్వకుంట్ల సంజయ్ కృషితో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు వేస్తూ 60 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేస్తున్న కృషికి మరో ఫలితం లభించిందని నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించారు మొత్తం 60 లక్షల రూపాయల వ్యయంతో కోరుట్ల మండలం సర్పరాజ్‌పూర్ సంగెం మెట్‌పల్లి మండలం పాటిమిది తండా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టనున్నారు ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పని చేస్తున్నందుకు ఆయా గ్రామ ప్రజలు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# నేరాల నియంత్రణ ప్రజా భద్రత విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి...

హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం పటిష్టంగా అమలు చేయాలి...
మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలి...
జగిత్యాల టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ...
జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్





జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన పోలీసింగ్ అందించడం ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించేందు జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ శనివారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు పెండింగ్ కేసుల పురోగతి విచారణ విధానం నేరాల నియంత్రణ చర్యలు స్టేషన్ నిర్వహణ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచాలని ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు రికార్డులు సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి సమస్యలను ఓపికగా విని చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు అనతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు ట్రాఫిక్ చలానాలు రోడ్డు భద్రతా కార్యక్రమాల అమలును పరిశీలించారు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత వాహనాల పార్కింగ్ విధానం ట్రాఫిక్ నియంత్రణ కోసం వినియోగిస్తున్న పరికరాల సామగ్రి పని తీరును తనిఖీ చేశారు జిల్లాలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించాలని సూచించారు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు అదేవిధంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రజా సంఘాల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఎస్ఐ లు సదకర్ కుమారస్వామి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ...

స్థానిక గ్రామ సర్పంచ్ చిట్నేని లత రమేష్

కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026 -2027 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన నూతన పుస్తకాలు నోట్ బుక్స్ ను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ చిట్నేని లత రమేష్ లు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను నోట్ బుక్స్ ను యూనిఫామ్ లను అందజేయడం జరుగుతుందని ఇట్టి సదవకాశాన్ని ప్రతి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిట్నేని లత రమేష్ తో పాటు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఉపసర్పంచ్ జంగస్వామి గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత వార్డు సభ్యులు గ్రామ పెద్దలు చిట్నేని రమేష్ సోమశెట్టి చిన్న మల్లయ్య క్యాతం రమేష్ పుల్లూరి నర్సయ్య బాజోజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...
ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ విచ్చేసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్లు తోట గంగాధర్ చిట్యాల లక్ష్మీనారాయణ కో ఆప్షన్ సభ్యులు బొద్దురి సతీష్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఎంబేరి సత్యనారాయణ గుంటుక ప్రసాద్ దాసరి రాజశేఖర్ (టివి) నజ్జు రిజ్వాన్ పాషా సంఘ లింగం జిందం లక్ష్మీనారాయణ ఎడ్ల రమేష్ ఏఆర్ అక్బర్ ఎతిరాజం నర్సయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారీ మొత్తంలో అగ్నికి ఆహుతైన ఈతవనం...

ప్రభుత్వం ఆదుకోవాలంటున్నా గౌడన్నలు



కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శివారు లోని డి-40 కెనాల్ ఏరియాలో కదా కంచి సేను ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో పెద్ద మొత్తంలో ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి కంచి సేను ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగిందని గౌడ కుల సంఘ నాయకులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకోగా పెద్ద మొత్తంలో మంటలు చెలరేగుతూ చెట్లు ఖాళీ బూడిదయ్యాయి సుమారు మూడు ఎకరాలలో దాదాపు గా 2000 చెట్లు కాలిపోవడంతో గౌడ కుల సభ్యులకు తీవ్రంగా నష్టపోయారు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు తోడేటి విజయ్ గౌడ్ కోశాధికారి లవ కుమార్ గౌడ కుల పెద్దలు శేఖర్ సురేష్ సత్యం ప్రభాకర్ రవి శంకర్ అశోక్ శంకర్ గీత కార్మికులు పాల్గొన్నారు

# జ్యేష్ఠ మాసం పంచమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు...

అమ్మ వారికి ముడుపు సమర్పణ...





జగిత్యాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు దగ్గర గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవాసమితి ఆధ్వర్యంలో తేదీ 19 6 2026 జేష్ఠ మాసం శుక్రవారం పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణ చేపట్టారు అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో అందజేశారు అనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మహిళా సభ్యులు వొడ్నాల లత రేణుక విద్య శ్రీ లాస్య దివ్య పద్మ ఆలయ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# భూధార్ సర్వే భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి...

సాదా బైనామా రీ సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి...
రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి...
రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్




జగిత్యాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) భూధార్ సర్వే భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సాదా బైనామా రీ సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే భూభారతి సాదా బైనామా నాన్ కడాస్ట్రల్ గ్రామాల రీ సర్వే నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు జగిత్యాల కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు జిల్లాల్లో కొనసాగుతున్న నాన్ కడాస్ట్రల్ గ్రామాల రీ సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఎడి కిషన్ ప్రసాద్ జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు

# మొహరం వేడుకలు ఈ నెల 27వ తేదీన నిర్వహించుకోవాలి...



సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి

కోరుట్ల జూన్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీ గ్రామీణ ప్రాంతాల్లో రాబోయే (మొహరం) పీర్ల పండుగ సందర్భంగా శనివారం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కె లక్ష్మీనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి ల సమక్షంలో పీరీల నిర్వహణ కమిటీ సభ్యులందరిని పిలిపించి మొహరం పండుగ నీ అందరూ కూడా ఈనెల 27వ తేది శనివారం రోజు జరుపుకోవాలని తెలియజేస్తూ పీరీల పండుగ సందర్భంగా హిందూ ముస్లిం అందరూ కలిసి ఎలాంటి సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో మొహరం పండుగ నిర్వహించుకోవాలని తెలియజేశారు కొన్ని గ్రామాల్లో మరి కొన్ని ఏరియాలో కొంత మంది తెలియక శుక్రవారం అనగా 26వ తేదీన పీర్ల పండుగ జరుపుకుంటారని తెలిసింది కావున వారందరినీ పిలిపించి అందరూ కూడా 27వ తేదీ శనివారం రోజు మాత్రమే వీరిల పండగ జరుపుకోవాలని సూచించారు సర్పంచులు మున్సిపల్ వార్డు మెంబర్లు అందరూ కూడా ఇట్టి విషయాన్ని గమనించి మీ మీ ఏరియాల్లో కూడా మొహరం పీర్ల పండుగ కార్యక్రమాన్ని శనివారం 27వ తేదీన మాత్రమే జరుపుకునేలా చూడగలరని కోరుతున్నాం అన్నారు

# హనుమాన్ విగ్రహం ప్రారంభం...

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలో సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాన్నీ ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అలాగే మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం పుట్టిన రోజు సందర్భంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మెన్ దినేష్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ మిల్కురి శంకర్ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముసుకు ఎల్లారెడ్డి కొత్త మోహన్ బండ శంకర్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పురుషోత్తం రావు టివి సూర్యం మాజీ సర్పంచ్ చిర్ర నరేష్ దుమల రాజ్ కుమార్ ఖాజిం అలీ ముకేష్ ఖన్నా సురేష్ బీరబతిని శ్రీనివాస్ బోనగిరి నారాయణ సాయి విజయ్ దయల శరత్ చెట్టే భార్గవ్ నగేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కొడుకు కర్కశత్వంపై తండ్రి ఫిర్యాదు...




జగిత్యాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) కన్న తండ్రిని అనారోగ్యంతో పక్షవాతంతో భాద పడుతున్న తల్లిని పోషించాల్సిన కొడుకు కోడలు తమనే ప్రతి రోజు డబ్బులు ఇవ్వాలని కొట్టు తూ తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నాడని బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన కోమల్ల కాంతయ్య (71)అనే వృద్ధుడు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించాడు ఈ వృద్ధతండ్రి కొడుక్కు ఫోన్ చేసినా స్పందించకపోవడం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు అనంతరం ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో విలేకరులకు తన గోడు వినిపించాడు తన ఏకైక కుమారుడు విలాస్ తో ప్రాణ భయం ఉందని కొడుకు కోడలు వేరే ఇంటిలో నివసిస్తు తమను పోషించక పోగా తల్లిదండ్రుల మైన మేము రేకుల షెడ్డులో ఉంటున్నామని తల్లి పక్ష వాతంతో భాద పడుతుంటే వైద్యం చేయించాల్సిన కొడుకు తాము వైద్యం కోసం కూడ బెట్టుకున్న డబ్బులు సైతం గుంజుకు పోయిండని అంతే కాక కాయకష్టంతో బతుకుతున్న తమను ఇంకా డబ్బులు ఇవ్వాలని కొడుకు తో పాటు కోడలు పెడుతున్న వేదింపుల నుంచి కాపాడాలని వారి నుంచి పోషణ వైద్య ఖర్చులతో పాటు గుంజుకున్న తమ డబ్బులను ఇప్పించాలని ఆర్డీవో పోలీస్ అధికారులను కోరారు వృద్ధుడి వెంట సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారులు పిసి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు ప్రతినిధులు విశ్వనాథం ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

# పీజీ సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థుల విజయ ప్రభంజనం...




కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో జాల మేఘన 7.18 జీపీఏ తోట మాధవి 7.14 జిపిఏ బబ్బిలి మాధురి 7.02 జిపిఏ సాజన 7.01 జిపిఏ ఎంకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో తయ్యబా ఫిర్దౌస్ 7.07 జిపిఏ శనిగారపు కావ్య 7.03 జిపిఏ తో యూనివర్సిటీలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు